పత్రికాప్రకటన                                                                 కాకినాడ, మే 18, 2018.

2018-19 విద్యా సంవత్సరంలో ప్రైవేటు, కార్పొరేట్, రికగ్నైజ్డ్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని బాలల హక్కుల పరిరక్షణ ఎ.పి.స్టేట్ కమీషన్ మెంబర్ పివివి ప్రసాద్‌రావు తెలిపారు.

శుక్రవారంనాడు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మహిళా శిశుసంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ ఎ.పి.స్టేట్ కమీషన్ మెంబర్ పివివి ప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలతో పాటు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులనే విద్యార్థుల నుండి వసూలు చేయాలనిలేకపోతే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ నియమని బంధనలు తప్పక పాటించావలని ఆయన తెలిపారు. జిల్లాలో మహిళలపై అత్యాచారాలను నిరోధానికి ప్రతి గ్రామంలో ఫ్రెండ్లీ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, చిత్తూరులో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు కాకినాడలోఫ్రెండ్లీ కమిటీలు గ్రామాలలోఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. అత్యాచారాల నిరోధానికి ప్రభుత్వ శాఖలు, ఎస్‌సిపిసిఆర్ కమీషన్ సమన్వయంతో గట్టిగా ప్రయత్నం చేస్తుందని ఇందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. దీని పై మీడియా అందరూ ప్రచారం చేయాలని ప్రజలలో అవగాహన వస్తుందని ఆయన కోరారు.బాలికలపై ఎటువంటి చిన్నచూపు ఉండకూడదని, బాలబాలికలు ఇద్దరూ సమానమేనని భావించాలని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రత్యేకమైన అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటుచేసి బాలల హక్కుల గురించి అవగాహన కల్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. బాల్య వివాహాలు నిర్మూలించడంలో విఆర్‌ఓ, పంచాయతీ సెక్రటరీలు ఇతర గ్రామ స్థాయి అధికారుల సహకారం తీసుకుని తగు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా బాలల హక్కులు ఉల్లంఘించడం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మహిళల పై జరిగిన అత్యాచార కేసులు 2016-17లో ఐదు కేసులు, 2017-18 పదమూడు మొత్తం 18 కేసులకు 6 లక్షల 25 వేలు పరిహారం అందించడం జరిగిందన్నారు. ఎయిడ్స్ వ్యాధి బాధితులకు 357 మందికి 500 రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలకు 40 లక్షల 54 వేలు ఇచ్చామన్నారు. బాల్య వివాహాలు 125 నిలుపుదల చేయడం జరిగిందన్నారు. బాలికాకిశోర కార్యక్రమం పై అవగాహన కల్పించామని ఆయన చెప్పారు. 650 బాలికా కిశోర గ్రూపులు ఏర్పాటు చేసి విధి బాలలు అనాథలు, విడిచిపెట్టబడిన వారిని గుర్తించి17,144 మందిని హాస్టల్‌లో చేర్పించడం జరిగిందన్నారు. ఎన్‌జిఓ సంస్థలు 53, గవర్నమెంట్ 6 ఏర్పాటు చేయడం జరిగిందని, వారి ద్వారా వీధిబాలలను హాస్టల్‌లో చర్పించి విద్య నేర్పించడం జరుగుతుందని, చదువు కున్న వారికి శిక్షణ ఇచ్చి నైణ్యాభివృద్ధి కల్పించి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఎన్.సీతామహాలక్ష్మి, ఎస్ఎస్ఏ పిఓ ఎం.శేషగిరి ఏపిడి పి.మణమ్మ, డిసిపిఓ సిహెచ్ వెంకటరావు, సిడిపిఓ పి.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )